


# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 08-12-2023 సంపుటి : 06 సంచిక : 89 పేజీలు : 8 వెల : రూ 3-00

# దుర్గగుడిలో 21కోట్లతో అభివృద్ధి పనులు

## శంకుస్థాపన చేసిన సిఎం జగన్





విజయవాడ,డిసెంబర్7( విభారె) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 216 కోట్ల రూపాయలతో కనక దుర్గగుడి అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ఉదయం శంకుస్థాపనలు చేశారు. శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి రూ. 5.60 కోట్లు, ఇంద్రకీలాద్రిపై కొండ రక్షణ చర్యలపనుల నిమిత్తం రూ. 4.25 కోట్లు, ఎల్టీ ప్యానల్ బోర్డులు, ఎనర్జీ వాటర్ మేనేజ్‌మెంట్, స్కాడా ఏర్పాటు నిమిత్తం రూ. 3.25 కోట్లు, 2016 పుష్కరాల సమయంలో కూల్చివేసిన ఆలయాల పునర్నిర్మాణంకు రూ 3.87 కోట్లు, మెగా సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు రూ. 5.66 కోట్లు, కొండ దిగువున బొడ్డు నిర్మాణం రూ. 0.23 లక్షలు, కొండ దిగువున తొలిమెట్టు వద్ద ఆంజనేయ స్వామి, వినాయక స్వామి వార్ల ఆలయ నిర్మాణం కోసం రూ. 0.265 కోట్లు, అమ్మవారి అన్న ప్రసాద భవన నిర్మాణానికి రూ.30 కోట్లు, అమ్మవారి ప్రసాదం పోటు భవన నిర్మాణం కోసం రూ. 27 కోట్లు, కనకదుర్గ నగర్ నుంచి మహామండపం వరకు ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ. 13 కోట్లు కేటాయించారు. అలాగే రాజగోపురం ముందు భాగాన మెట్ల నిర్మాణంకు రూ. 15 కోట్లు, మహామండపం వద్ద అదనపు క్యూలైన్ల కోసం రూ. 23.50 కోట్లు, కనక దుర్గ నగర్ వద్ద మహారాజద్వారం నిర్మాణంకు రూ. 7.75 కోట్లు, కనకదుర్గ నగర్ నుంచి మహామండపం వరకు రాజమార్గము అభివృద్ధి నిమిత్తం రూ. 7.50 కోట్లు, కొండపైన పూజా మండపాల నిర్మాణానికి రూ. 7 కోట్లు, మల్లికార్జున మహామండపం క్యూ కాంప్లెక్స్ మార్చుటకు రూ. 18.30 కోట్లు, నూతన కేశఖండనశాల నిర్మాణం నిమిత్తం రూ. 19 కోట్లు, గోశాల అభివృద్ధి నిమిత్తం రూ. 10 కోట్లు, కొండపన యాగశాల కోసం రూ. 5 కోట్లు, కనకదుర్గనగర్‌లో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిమిత్తం రూ. 33 కోట్లు కేటాయించారు. కాగా అంతకుముందు ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో కోలాటాల నడుమ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోంమంత్రి తానేటి వనిత, మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, చైర్మన్ కర్నాటి రాంబాబు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మంత్రి కొట్టు సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.




- తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్
- సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తదనంతరమే ఆరు గ్యారెంటీలపై సంతకము చేసిన రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డి తో కలిసి మొత్తం 12 మంది ప్రమాణ స్వీకారం
- ప్రమాణ స్వీకారంనకు పాల్గొన్న సోనియా ,రాహుల్, ప్రియాంక ,మల్లికార్జున కార్గె , కర్ణాటక సియం.సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం.డీకే శివకుమార్ , హిమాచల్ ప్రదేశ్ సియం సుఖ్వీందర్ తదితరులు



ఖమ్మం డిసెంబర్ 07 ( విభారె) )తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి సరిగ్గా 1:20 నిమిషాలకు ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ తమిళిసై ప్రమాణస్వీకారం చేయించారు. ఇదే వేదికపై రేవంత్ తో పాటుగా 12 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంకగాంధీ ఖర్గే కర్ణాటక సీఎం డిప్యూటీ సీఎం హిమాచల్ సీఎం ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ సీఎంలు తదితరులు హాజరయ్యారు

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసంతకం చేసిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇవే**

మహాలక్ష్మి పథకం పేద మహిళలకు నెలకు రూ 2,500. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం రూ 500కే గ్యాస్ సిలిండర్.గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.రైతు భరోసా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ 15,000. వ్యవసాయ కూలీలకు రూ 12,000. వరి పంటకు రూ 500 బోనస్.యువ వికాసం ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్. విద్యార్థులకు రూ 5 లక్షల విద్యా భరోసా కార్డు..చేయూత రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా రూ 10 లక్షలు. నెలవారీ పింఛను రూ 4,000.ఇందిరమ్మ ఇళ్లు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇల్లు లేని వారికి ఇంటి స్థలం రూ 5 లక్షలు. రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి కాగానే ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేశారు

# తెలంగాణ కొత్త ప్రభుత్వానికి సీఎం జగన్ అభినందనలు

అమరావతి: తెలంగాణలో కొలువుదీరిన నూతన ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్..'తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వానికి అభినందనలు."ప్రమాణస్వీకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి, మంత్రులకు శుభాకాంక్షలు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావం, సహకారం పరిఢవిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఎక్స్(ట్విటర్)లో పేర్కొన్నారు.




# డోన్ పట్టణంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 7 డోన్ పట్టణంలోని మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని శ్యామున్ గురువారం తనిఖీలు నిర్వహించారు. జి ఈ ఆర్ సర్వేను చేశారు. ఓట్లకు సంబంధించిన పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఫైళ్లను తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని పలుచోట్ల మెకానిక్ షాపులలో విధులు నిర్వహిస్తున్న వారిని వారి వయస్సు వివరాలను అడిగి తెలుసుకొని 18 సంవత్సరాల లోపు వారిని విధులలో ఉంచుకోరాదని వారు తప్పనిసరిగా విద్యనుభ్యసించాలని మెకానిక్ షాప్ యజమానులను హెచ్చరించారు. మెకానిక్ విధులు నిర్వహిస్తున్న వారికి ఇంట్రెస్ట్ ఉంటే స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మెకానిక్ పనిని నేర్పుతామని తెలిపారు. కలెక్టర్ వెంబడి ఆర్డిఓ వెంకటరెడ్డి, ఎమ్మార్వో విద్యాసాగర్, ఎంఈఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి లు వెళ్లారు. మెకానిక్ షాపుల్లో తనిఖీలకు వెళ్ళినప్పుడు లేబర్ ఆఫీసర్ లేకపోవడం గమనార్హం.. .

# ఎస్సై పోస్టులకు తుది రాతపరీక్ష ఫలితాలు విడుదల..

## మొత్తం ఎంత మంది అర్హత సాధించారంటే..




అమరావతి, డిసెంబర్ 7( విభారె) : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన తుది రాత పరీక్ష ఫలితాలు బుధవారం (డిసెంబర్ 6) పోలీసు నియామక మండలి విడుదల చేసింది.మొత్తం 411 పోస్టులకుగాను 18,637 మంది అర్హత సాధించినట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఫలితాలను పోలీసు నియామక మండలి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. డిసెంబరు 8న తేదీ సాయంత్రం 5 గంటల వరకూ తుది రాతపరీక్షకు సంబంధించి పేపర్-3, పేపర్-4 సమాధాన పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డు తెల్పింది. ఫలితాలకు సంబంధించి ఎలాంటి సందేహాలు తలెత్తినా వెంటనే 9441450639, 9100203323 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని పోలీసు నియామక మండలి ఛైర్మన్ అతుల్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు.కాగా ఎస్సై ఉద్యోగాలకు మొత్తం 1,51,288 మంది ప్రిలిమినరీ రాత పరీక్ష రాయగా.. వారిలో 57,923 మంది అర్హత సాధించారు. వీరందరికీ దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. ఫలితాలంలో 31,193 మంది మెయిన్స్ రాతపరీక్షకు ఎంపికయ్యారు. తుది రాత పరీక్షలో మొత్తం 18,637 మంది అర్హత సాధించారు. వీరిలో మెరిట్ జాబితా రూపొందించి రోస్టర్ ప్రకారం మెరిట్‌లో నిలిచిన 411 మందిని పోస్టులకు ఎంపిక చేయనున్నారు. స్థానికత, రిజర్వేషన్ తదితర ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ధవళేశ్వరం కొత్తవీధికి చెందిన అంబటి కీర్తినాయుడు అనే యువతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నోటిఫికేషన్లలో ఏకంగా ఏడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. తాజాగా సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సస్‌లో జీఎస్టీ ఇన్‌స్పెక్టర్‌గా కొలువు వచ్చినట్లు కీర్తినాయుడు తండ్రి అడ్వకేట్ అంబటి మురళీకృష్ణ బుధవారం (డిసెంబర్ 6) మీడియాకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)లో 2019లో ఆదాయపు పన్ను శాఖలో ఉన్నతాధికారి ఉద్యోగం సాధించింది. అనంతరం కస్టమ్స్ విభాగంలో ట్యాక్స్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించారు. గతేడాది మార్చిలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఇంటర్‌బేస్డ్ ఉద్యోగాల్లో భాగంగా ఎంటీఎస్ ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత భారత రైల్వేలో ఉన్నతాధికారిగా, పోస్టల్ విజిలెన్సు విభాగంలో మరో ఉద్యోగం సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ కార్యదర్శి పోస్టుకు సైతం కీర్తి నాయుడు ఎంపికయ్యారు.

# సిఎం రేవంత్‌కు ప్రధాని మోడీ అభినందనలు

హైదరాబాద్,డిసెంబర్7: సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి మోదీ తదితరులు అభినందన సందేశాలు అందించారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) ద్వారా ప్రధాని మోడీ విషస్ చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. రాష్ట్ర ప్రగతికి, పౌరుల సంక్షేమానికి అన్ని విధాలా తోడ్పాటు అందిస్తానని నేను హామీ ఇస్తున్నాను అంటూ కామెంట్ చేశారు. ఇంగ్లీష్, తెలుగు భాషల్లో నరేంద్ర మోదీ ఎక్స్ నుంచి ఈ పోస్టులు వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రిగా రేవంత్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే.. ఈ విధంగా అభినందనలు తెలియజేశారు



# సంపాదకీయం

శుక్రవారం 08-12-2023

## కలకలం రేపుతున్న శర్మిష్ట బుక్...

ప్రణబ్ ముఖర్జీ జీవితంపై ఆయన కూతురు శర్మిష్ఠ రాసిన పుస్తకం జాతీయ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. తాను ప్రధాని కాకుండా సోనియాగాంధీ అడ్డుపడ్డినట్లు ప్రణబ్ ముఖర్జీ తనతో చెప్పారని షర్మిష్ఠ ఈ పుస్తకంలో రాశారు. పదవినే ఆశించనపుడు, అసంతృప్తే ఉండదని తన తండ్రి చెప్పినట్లు షర్మిష్ట రాశారు.. అలాగే రాహుల్‌గాంధీ రాజకీయంగా పరిణతి చెందలేదనీ, ఆయన పార్లమెంటుకు రెగ్యులర్‌గా రాకపోవడంపై తన తండ్రికి నచ్చకపోయేదన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, తన తండ్రికి గురించిన విషయాలతో ఆయన కూతురు శర్మిష్ట ముఖర్జీ పుస్తకం రాశారు. ప్రణబ్ డైరీ, ఆయన తనతో చెప్పిన విషయాల ఆధారంగా శర్మిష్ట ముఖర్జీ 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమెంబర్స్' బుక్‌లో కీలక విషయాలు వెల్లడించారు. ఈ పుస్తకంలోని విషయాలు ప్రస్తుతం సంచలనంగా మారుతోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురించి తన తండ్రికి ఉన్న అభిప్రాయాలను పంచుకున్నారు. రాహుల్ గాంధీకి నెహ్రూ-గాంధీ అహంకారం వచ్చినప్పటికీ, వారి రాజకీయ చతురత రాలేదని పేర్కొన్నట్లు ప్రణబ్ కూతురు వెల్లడించారు. ఆయనకు రాజకీయ పరిపక్వత లేదని డైరీలో రాసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ గురించి శర్మిష్ట ముఖర్జీ సంచలన విషయాలు వెల్లడించారు. ప్రణబ్ ముఖర్జీకి, మోడీకి ఉన్న సంబంధాల గురించి వెల్లడించారు. ప్రధాని మోడీతో, ప్రణబ్ ముఖర్జీకి విచిత్రమై సంబంధం ఉందని, మోడీ ఎప్పుడూ ప్రణబ్ ముఖర్జీ కాళ్లకు నిజాయితీతో నమస్కరించేవారని చెప్పారు. ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంలో తన విధులు, బాధ్యతల గురించి స్పష్టంగా ఉండేవారని, మోడీ, తన తండ్రి వేర్వేరు సిద్ధాంతాలకు చెందిన వారైనప్పటికీ, పాలనలో తాను జోక్యం చేసుకోనని చెప్పినట్లు ఆమె వెల్లడించారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి కాకముందు నుంచి వీరిద్దరి మధ్య సంబంధం ఉండేదని ఆమె తెలిపారు. ప్రధాని మోడీ అప్పుడు ఒక సాధారణ పార్టీ కార్యకర్తగా వివిధ కార్యకలాపాల కోసం ఢిల్లీకి వచ్చేవాడినని, ఉదయం ప్రణబ్ ముఖర్జీ మార్నింగ్ వాక్ వెళ్లే సమయంలో కలిసే వాడినని, తాను ఎల్లప్పుడు ప్రణమ్ పాదాలకు నమస్కరించేవాడిని" అని ప్రధాని మోడీ చెప్పారని శర్మిష్ట అన్నారు. ప్రణబ్ డైరీలో ఇది ఓ ఆసక్తికరమైన విషయమని అనుకున్నానని చెప్పారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఉన్న సమయంలో రాష్ట్రపతిని కలిసేందుకు వచ్చినప్పుడు ప్రణబ్ ముఖర్జీ కీలక విషయాన్ని వెల్లడించారు. ' అతను కాంగ్రెస్ ప్రభుత్వం, దాని విధానాలపై తీవ్ర విమర్శకుడు, కానీ వ్యక్తిగతంగా ఎప్పుడూ నా పాదాలను తాకుతాడు, ఇది తనకు ఆనందాన్ని ఇస్తుంది, ఎందుకో నాకు అర్థం కాదు' అని ప్రణబ్ ముఖర్జీ రాశారని శర్మిష్ట చెప్పారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సంబంధాలు కేవలం వ్యక్తిగత సంబంధంపై నిర్మించబడలేదని, రాష్ట్రపతిగా ఎన్నికైన ప్రభుత్వంలో జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన బాధ్యత కూడా తనపై ఉందని ప్రణబ్ విశ్వసించారని ఆయన కూతురు తెలిపారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారని, మీ పాలనలో జోక్యం చేసుకోనని, కానీ ఏదైనా రాజ్యాంగపరమైన విషయంలో సాయం కావాలంటే నేను ఉంటానని ప్రణబ్ చెప్పినట్లు మోడీ తనతో వెల్లడించారని శర్మిష్ట తెలిపారు. 2009 సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తాను సంకీర్ణ ప్రభుత్వానికి అనుకూలం కాదని చెప్పిన ఘటనను తన తండ్రి డైరీలో పేర్కొన్నారని ఆమె వెల్లడించారు. 2004-2014 వరకు ప్రణబ్, రాహుల్ గాంధీల మధ్య పెద్దగా కలుసుకోలేదని వెల్లడించారు. "రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు, అనేక ప్రశ్నలు అడుగుతారు, కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు, 2013 జూలైలో ఓసారి మా ఇంటికి వస్తే ముందుగా కేబినెట్‌లో చేరి అనుభవం తెచ్చుకోవాలని చెప్పానని, అయితే ఆయన నా సలహాను వినిపించుకోలేదు." అని ప్రణబ్ డైరీలో రాసుకున్నారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వంటి దోషులను కాపాడేందుకు 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ని కాంగ్రెస్ అధినేతగా ఉన్న రాహుల్ గాంధీ చింపేసి చెత్తబుట్టలో పడేసిన తీరుపై ప్రణబ్ ముఖర్జీ కలత చెందినట్లు శర్మిష్ట ముఖర్జీ అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిపక్వతతో లేరని తన తండ్రి చెప్పినట్లు వెల్లడించారు. అతను అవగాహన లేకుండా ఉన్నారని ప్రణబ్ భావించారని ఆమె తెలిపారు. గాంధీ-నెహ్రూల అహంకారమంతా రాహుల్ గాంధీకి వచ్చింది, ే ఆయనకు అబ్బలేదని డైరీలో రాసుకున్నారని పుస్తకంలో పేర్కొన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయం తర్వాత రాహుల్ గాంధీ తరుచుగా పార్లమెంట్‌కి గైర్హాజరు కావడం పట్ల ప్రణబ్ ముఖర్జీ అసంతృప్తితో ఉండేవారని శర్మిష్ట తెలిపారు.

# నా సంతకము నా మాతృ భాష లోనే



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07 - భారత దేశ భాషల ఉత్సవాలలో బాగంగా నంద్యాల మండలంలోని అయ్యాలురు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికొన్నత ఉర్దూ పాఠశాల లో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ ఆధ్వర్యంలో" స్వతంత్ర సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతి జయంతి సందర్భంగా భారతదేశ భాషల ఉత్సవాల వేడుకలో భాగంగా "" నా సంతకము నా మాతృ భాషలో"" అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ఆమోదించిన భారత దేశము లోని 22 భాషలకు సంబంధించిన పదాల పలకరింపు అనే అంశం పై అవగాహన విద్యార్థులకు కల్పించారు. భారత దేశ పలు రాష్ట్రాల లో గల వస్త్ర అలంకరణ పై విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలు మరియు, భారత దేశ సంస్కృతి సంప్రదాయాలను, నృత్యాల ను విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సుబ్రహ్మణ్య భారతి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శనలు మనసు కు ఆహ్లాదం కలిగించేసీదని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనె మొదటి సారిగా ఒక మంచి కార్యక్రమం "భారత దేశ భాషల ఉత్సవాలు" మన ఉర్దూ పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అల్ మదద్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి నిర్వహించాలని కోరారు. తదనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆకుమల్ల రహీమ్, ప్రజ స్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక బాధ్యుడు భీష్మ చేతుల మీదుగా వక్రూత, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోమెంటోస్ , ప్రశంస పత్రాలు అందజేశారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆకుమల్లా రహీమ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు నజీర్ అహ్మద్, కలిముల్లాహ, షబానా పర్వీన్, అఖిల భాను, నాసిర, హాజీర, లత, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07- పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి . పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతున్నారు. గురువారం పట్టణంలో పలు ప్రాం తాలలో ఉదయం 5 గంటల నుంచే వార్డులో తిరుగుతూ శానిటేషన్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. శానిటేషన్ కార్మికులతో రోడ్లు డ్రైనేజీ లను శుభ్రం చేయిస్తున్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఉన్నారు .

# నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా భవనాసి నాగ మహేష్




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07-నంద్యాల జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడుగా భవనాసి నాగ మహేష్, గౌరవాధ్యక్షులుగా బింగుమల్ల శ్యాంసుందర్ గుప్తలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పువ్వాడి భాస్కర్ (ఆత్మకూర్), ప్రధాన కార్యదర్శిగా కాల్వ విజయశేఖర్ (నూనపల్లె) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఎన్నికల అధికారిగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వీరబొమ్మ నాగ సత్యనారాయణ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలకు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా ప్రాంత మాజీ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య, భవనాసి శ్రీనివాస గుప్త, దమ్మాల వెంకటసుబ్బయ్య, ఎన్నికల నిర్వహణ నిమిత్తము నంద్యాల ఆటీపా భవన ప్రాంగణమును ఇచ్చిన కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆర్యవైశ్యులకు అండగా ఉంటామన్నారు.

# లైబ్రరీయన్ పోస్టులు భర్తీ చేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ డిమాండ్.

**గ్రామ ,పట్టణాలలో డిజిటల్ లైబ్రరీలను ప్రారంభించాలి.**



విభారె న్యూస్ డిసెంబర్ 07 ఎమ్మిగనూరు. ప్రజాసంకల్ప యాత్రలో ఇచ్చిన్న మాట ప్రకారం వైయస్సార్ డిజిటల్ లైబ్రరీలలోని మొదటి విడతగా 4530 లైబ్రరీ పోస్టులు భర్తీ చేయాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్ గురువారం తహసిల్దార్ కె. ఆంజనేయులుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మాట్లాడుతూ లైబ్రరీయన్ గా బి ఎల్ ఐ ఎస్ సి, సి ఎల్ ఐ ఎస్ సి, ఎం ఎల్ ఐ ఎస్ సి,కోర్సులు అభ్యసించిన వారిచే పోస్టులు భర్తీ చేయాలని, డిమాండ్ చేశారు. చాలా గ్రామంలో ఇంకా డిజిటల్ లైబ్రరీలు నిర్మాణ దశ లో ఉన్నాయని,వాటిని నిర్మాణాలు పూర్తి చేసి, డిజిటల్ లైబ్రరీల ను ప్రారంభించాలని కోరారు. లైబ్రరీ కోర్స్ చాలామంది నిరుద్యోగులు ఈ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిజిటల్ లైబ్రరీల ను ప్రారంభించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ మూడవ నోటిఫికేషన్ లో ఈ పోస్టు కూడా భర్తీ చేయాలని, ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి పోస్ట్ కార్డులు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత్ కుమార్, సోమిరెడ్డి, గోపాల్,అజయ్, భాస్కర్ పాల్గొన్నారు.

# 512 జీవోను రద్దు చేయాలని లాయర్ల ధర్నా




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07-. భూ హక్కు చట్టడానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ 512ను రద్దు చేయాలని భూ హక్కు చట్టం యాక్ట్ 27న రద్దు చేయాలని గురువారం నంద్యాలలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ నుంచి శ్రీనివాస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీనివాస సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం వీటన్నిటిపై స్పందించి ప్రజలకు వ్యతిరేకంగా కొత్త భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జయకృష్ణ ,,జనరల్ సెక్రెటరీ ప్రతాపరెడ్డి ,,ట్రెజరర్ ఖాద్రి,, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రసాద్ రెడ్డి,, సీనియర్ అడ్వకేట్ రామచంద్రారావు,, బుల్లెద్దుల రవి స్వరూపు, శ్రీనివాసులు, రామచంద్రుడు ,బాలహాజీ , పాణ్యంపుల్లయ్య ,చంద్రశేఖర్ ,శ్రీకాంత్, సుధాకర్ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా జంతుబలి నిషేధం....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 7 ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన లక్షలాది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు తేదీ21-12-2023 నుండి23-12-2023 వరకు జరుగు ముక్కోటి ఏకాదశి మహోత్సవం ఏర్పాట్ల గురించి బేతంచెర్ల మండల రెవెన్యూ అధికారి నరేంద్రనాథ్ రెడ్డి, ఎస్సై శంకర్ నాయక్, ఆర్ఎస్ రంగాపురం పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి పాండురంగారెడ్డి, చైర్మన్ సీతారామ చంద్రుడు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించడం అయినది ఈ సమావేశమునకు దేవస్థాన ధర్మకర్తలులక్ష్మి నాయుడు,రామచంద్రుడు,ఆ కుల వెంకటరమణ, మద్దయ్య, వెంగళరెడ్డి హాజరయ్యారు ఈ సమావేశంలో దేవస్థానంనందుభక్తులకుక ల్పించవలసినవసతి సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, ప్రత్యేక రవాణా సౌకర్యములు, శానిటేషన్, అన్నదానము, ఫైర్ సేఫ్టీ మొదలు అంశాలపై చర్చించడం అయినది. ఈ కార్యక్రమంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా జంతుబలి నిషేధించినట్లు వారు తెలిపారు కావున భక్తాతులందరూ జంతుబలి కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాల్సిందిగా తెలిపారు

# తగ్గిన వర్షాలు

ఏలూరు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వానలు తగ్గుముఖం పటటాయి. మూడు రోజులుగా కురిసిన వర్షాలతో పంట పోలాలు జలమయమైయాయి. గురువారం ఉదయం కుడా వరి పోలాలు, ధాన్యం రాశులు వర్షపు నీటిలోనే తెలియాడుతున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రకటించారు. తుఫాన్ కారణంగా జిల్లాలో సుమారు 23,661 హెక్టార్లలో పంట నష్టం కాగా, వివిధ మౌలిక వసతులు దెబ్బతినడం కారణంగా సుమారు రూ.188 కోట్లు నష్టం వాటిల్లింది. 19 మండలాల్లోని 113 గ్రామాలు తుఫాను కారణంగా ఏర్పడిన తీవ్ర వర్షాలు, ఈదురు గాలులు తాకిడికి గురయ్యాయి.

# ఉన్నతి - మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు జీవనోపాధి

## జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07-మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు "ఉన్నతి-మహిళా శక్తి" పథకం కింద మహిళా లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద ఆటోలను పంపిణీ చేసి.... జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు ఆటో ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.×ఈ సందర్భంగా జాయింట్ జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఉన్నతి - మహిళాశక్తి పథకం కింద తొలివిడతలో ఎస్సి మరియు ఎస్టీ నిరుపేద మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరం వడ్డీ లేని రుణాల ద్వారా 9 మంది మహిళలకు ఆటోలు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. వెలుగోడు, అవుకు మండలాల మహిళల జీవనోపాదులు మెరుగుపరిచేందుకు ఉన్నతి కార్యక్రమం కింద ఆటోలు పంపిణీ చేశామని... లబ్ధిదారుల సబ్సిడీ వాటా పోను మిగిలిన మొత్తానికి ప్రతినెల తేలిక వాయిదా పద్ధతుల ప్రకారం 48 నెలల పాటు చెల్లించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరి కొంతమంది ఔత్సాహిక మహిళా లబ్ధిదారులకు ఆటో యూనిట్ల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలు మరియు లబ్ధిదారులు తప్పనిసరిగా బీమా చేయించాలన్నారు. ఉన్నతి పథకం కింద



అందించిన ఆటోలను లబ్ధిదారులు చక్కగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు లబ్ధిదారుని ఆటోలో ఎక్కి ఆవరణలో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, ఏపిడీలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి..

## నేలకోసిగి గ్రామంలో జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభించిన మండల ఇంచార్జ్ పి మురళీ మోహన్ రెడ్డి





కోసిగి, డిసెంబర్ 07 (విభారె న్యూస్) ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పాలనలో మంత్రాలయం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని కోసిగి మండల ఇంచార్జ్ శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం కోసిగి మండలం నేలకోసిగి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా 13.18 లక్షల రూపాయలతో చేపట్టిన ఇంటి ఇంటికి కొళాయి పథకాన్ని గ్రామ సర్పంచ్ పశువుల హనుమంతమ్మ తో కలిసి మండల ఇంచార్జ్ శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొత్తగా పంచాయతీగా ఏర్పడిన తర్వాత నేలకోసిగి గ్రామానికి గడప గడపకు మన ప్రభుత్వం నిధులు,జల జీవన్ మిషన్ నిధులు,ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జున రెడ్డి, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు యన్ నరసింహులు, మహాంతేష్ స్వామి,షౌఖత్ అలీ,జగదీష్ స్వామి,పశువుల లక్ష్మన్న,హోళగుంద కోసిగయ్య, కాల్వ లక్ష్మయ్య,దొడ్డి నర్సన్న,గట్టు భీమయ్య,మారెమ్మ గుడి నరసింహులు,ఆకాష్ రెడ్డి, విఆర్వో బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద వారి కోసమే సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07 - పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు అని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు . గురువారం 36వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో .కమిషనర్ రవి చంద్రా రెడ్డి . మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ హజరు అయ్యారు.ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి వార్డు సచివాలయంకు చేరుకొని డిబిటి - నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరించారు . . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు. కౌన్సిలర్లు . వైసీపీ నాయకులు, సచివాలయకన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు వైద్య సిబ్బందిని నియమించండి సిపిఐ డిమాండ్

హిందూపురం డిసెంబర్ 7 ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ రోహిల్ కుమార్ కి సిపిఐ నాయకులు వినతి పత్రం అందించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఐ హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ హిందూపురం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు సిటీ స్కానింగ్ ఏర్పాటు చేయాలని అలాగే గైనకాలజిస్ట్ లు తొమ్మిది మందిలో కేవలం ముగ్గురే ఉన్నారని సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారుతున్నారు తప్ప ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఇప్పటికైనా ఈ సౌకర్యాలు ఆసుపత్రి నందు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మారుతి రెడ్డి, నౌషాద్, ముత్యాలప్ప, సురేష్ ,భక్తర్, ఎల్ఐసి స్టాండ్ నౌషాద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో బీజేపీ లెక్కేంటీ




విజయవాడ, డిసెంబర్ 7, లంగాణలో జనసేన చవిచూసిన దారుణ ఓటమి ఏపీలో ప్రభావం చూపుతుందా? కచ్చితంగా కొంత డ్యామేజ్ అయితే ఉంటుంది. తెలంగాణలో జనసేన పోటీ చేయడం ఇదే మొదటిసారి. 8 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్క సీట్లో కూడా గెలవలేదు. కనీసం డిపాజిట్లు దక్కలేదు. 8 మంది అభ్యర్థులకు వచ్చిన ఓట్లన్నీ కలిపితే 59వేలు మాత్రమే. అది కూడా బీజేపీతో పొత్తులో ఉండి. పోనీ, జనసేన వల్ల బీజేపీకి ఏమైనా లాభం జరిగిందా అంటే.. అదేం లేదు. గ్రేటర్లో బలం ఉందనుకున్న పార్టీకి కేవలం ఒకే ఒక్క సీటు వచ్చింది. ఓవరాల్గా జనసేన ఓట్లు బీజేపీకి వెళ్లలేదు, బీజేపీ ఓట్లు జనసేనకు రాలేదు. పేరుకే పొత్తు తప్ప రెండు పార్టీల మధ్య ఓట్ షేరింగ్ జరగనేలేదని అర్థం. టీడీపీతో జరిపే సీట్ల చర్చలో తెలంగాణ ఓటమి కచ్చితమైన ప్రభావం చూపిస్తుందంటున్నారు కొందరు. ఎందుకంటే.. పవన్ కల్యాణ్ను సీఎంగా చూడాలనేది జనసేన కార్యకర్తల ఆరాటం. కాని, సంస్థాగతంగా తమ బలం ఎంత అన్నది అభిమానులు, కార్యకర్తలు ఆలోచించడం లేదు. పవన్ను చూసుకుని పార్టీ చాలా బలంగా ఉందని చెప్పుకోవడం తప్ప ఆ అభిమానం ఓట్లుగా మారవు అని గత ఎన్నికల్లోనే అర్థమైంది. నిజానికి తెలంగాణ ఎన్నికల్లోనూ ఇదే రిఫ్లెక్ట్ అయింది. తెలంగాణలో జనసేనకు బలమైన ఓటు బ్యాంక్ ఉందని ఆ పార్టీ చెప్పుకుంది. ఆ బలం చూసుకునే ఎన్నికలకు ఒంటరిగా వెళ్తామని మొదట ప్రకటించింది కూడా. తెలంగాణలో 32 సీట్లలో పోటీకి రెడీ అయింది. చివరికి 8 సీట్లలోనే పోటీ చేసింది. కాని, ఆనాడు జనసేన చెప్పిందేంటంటే.. కనీసం 25 అసెంబ్లీ స్థానాల్లో బలమైన ఓటు బ్యాంక్ తమ సొంతం అని. కాని, ఎన్నికల ఫలితాలు చూస్తే.. 8 మంది పోటీ చేసినా అందరికీ కలిపి 60వేల ఓట్లు కూడా రాలేదు. అంటే, మాటలు, ప్రకటనల్లో మాత్రమే జనసేనకు బలం తప్ప.. వాస్తవానికి ఆ పార్టీ పరిస్థితి ఏంటో గణాంకాలే చెబుతున్నాయి. రేపొద్దున టీడీపీతో సీట్ల గురించి చర్చించేటప్పుడు కూడా ఈ టాపిక్ రాకుండా ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది. జనసేనకు మహా అయితే ఓ పాతిక సీట్లు ఇస్తారనే చర్చ జరిగినప్పుడు ఆ పార్టీ కార్యకర్తలు టీడీపీపై మండిపడ్డారు. అందుకే, పవన్ కల్యాణ్ కూడా గౌరవప్రదమైన సీట్లు అడుగుతాం అన్నారు. చంద్రబాబు అరెస్టై జైల్లో ఉన్నప్పుడు.. ముందు వెనక ఆలోచించకుండా పొత్తుకు రెడీ అని ప్రకటించడంతో జనసేనపై టీడీపీలో సానుభూతి పెరిగింది. కష్ట సమయంలో తమకు తోడుగా ఉన్నారు కాబట్టి మరో పది సీట్లు ఎక్కువ ఇచ్చినా ఫర్వాలేదనే ఆలోచన టీడీపీ కార్యకర్తల్లో వచ్చింది. కాకపోతే, అలాంటి సమయంలో తెలంగాణలో పోటీ చేయడం, దారుణంగా దెబ్బతినడంతో.. బేరం మళ్లీ పది సీట్ల నుంచి గానీ మొదలవుతుందా అనే చర్చ జరుగుతోంది.సరే.. సీట్ల షేరింగ్ రెండు పార్టీల మధ్య జరిగే అవగాహనను బట్టి ఉంటుంది. కాని, తెలంగాణలో జనసేన ఓటమిని అధికార పక్షం అంత తేలిగ్గా వదులుతుందా? కచ్చితంగా వదలదు. ఆయన రెండు చోట్ల పోటీ చేసినా గెలవలేదు, తెలంగాణలోనూ అభ్యర్థులను గెలిపించుకోలేదు అనే విమర్శ వస్తుంది. దీనికి జనసేన సిద్ధపడాల్సి ఉంటుంది. అయితే, బీజేపీ మాత్రం ఏ రాష్ట్ర పరిస్థితులు దానివే అంటోంది. తెలంగాణలో ఆదరించకపోయినంత మాత్రాన.. అదే సెంటిమెంట్ ఏపీలోనూ రిపీట్ అవుతుందని చెప్పలేం అంటోంది బీజేపీ.తెలంగాణలో జనసేన ఓటమి ఏపీలో పెద్దగా ప్రభావం చూపించదు అనేది రాజకీయ విశ్లేషకుల అంచనా కూడా. ఎందుకంటే, తెలంగాణలో పవన్ కల్యాణ్ పెద్దగా ప్రచారం చేసింది లేదు. అంత ఎఫర్ట్ కూడా చూపించలేదు. తెలంగాణలో తమ పార్టీ బలం ఏంటో తెలుసు కాబట్టే పవన్ చివరి నాలుగు రోజులు మినహా ప్రచారానికి వెళ్లలేదని అందరికీ తెలుసు. సో, తెలంగాణలో ఓటమిని ఏపీలో పట్టించుకోకపోవచ్చు అనేది ఓ అంచనా. అటు టీడీపీ కూడా ఓటమిని సాకుగా చూసే అవకాశం కనిపించడం లేదు. తెలంగాణ ఎన్నికల్లో జనసేన ఓటమిని టీడీపీ అసలు కన్సిడర్ చేయకపోవచ్చు. ఎందుకంటే, ఏపీలో ఉన్న రాజకీయ వాతావరణమే వేరు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అనేదే రెండు పార్టీల లక్ష్యం. సో, సీట్ల విషయంలో అంతకు ముందు ఏ ఒపీనియన్తో ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉండొచ్చు. పైగా రెండు పార్టీల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న గొడవలను కూడా పెద్దగా లెక్కచేసే పరిస్థితిలో లేరు. 175 నియోజకవర్గాల్లో ఒకట్రెండు చోట్ల అసంతృప్తులు రగిలినా పెద్దగా పట్టించుకునే పరిస్థితిలో లేవు టీడీపీ అండ్ జనసేన. పైగా ఈమధ్యే పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా.. వారిని వైసీపీ కోవర్టులుగానే చూస్తామని చెప్పేశారు. సో, ఏపీలో టీడీపీ-జనసేన పొత్తు ఎట్టిపరిస్థితుల్లో వీగిపోదనే చెప్పాలి.ఇక్కడ పొత్తు విషయం గురించి కూడా ఓసారి మాట్లాడుకోవాలి. బీజేపీ-జనసేన బంధం తెలంగాణ వరకేనా.. ఏపీలో కూడా కొనసాగుతుందా? ఆమాటకొస్తే.. జనసేన బీజేపీతో పొత్తు కోసం ఎదురు చూడలేదు. బీజేపీనే పొత్తు కోసం జనసేన దగ్గరికి వెళ్లింది. తెలంగాణలో ఒంటరి పోరుకు వెళ్తున్నాం, 32 సీట్లలో పోటీ చేసేందుకు రెడీ అవుతున్నామని చెప్పిన తరువాత బీజేపీ అలర్ట్ అయింది. రెండు పార్టీల మధ్య జరిగిన చర్చల్లో.. బీజేపీ కోసం జనసేననే ఓ మెట్టు తగ్గి 8 సీట్లకు పోటీ చేసింది. జాగ్రత్తగా పరిశీలిస్తే.. జనసేన బీజేపీతోనే ఉంది అని చెప్పుకోడానికి కూడా లేదు. తెలంగాణలో ఎన్నికలు ముగియగానే.. మళ్లీ చంద్రబాబుతో సమావేశమయ్యారు పవన్ కల్యాణ్. పొత్తులో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల్లో ఇద్దరు నేతలు తలమునకలయ్యారు. అంటే, పొత్తు తెలంగాణ వరకే అని చెప్పకనే చెప్పినట్టైంది. పైగా బీజేపీనే తమతో కలిసిరావాలి గానీ.. తాము పొత్తు కోసం బీజేపీ దగ్గరకు వెళ్లబోం అనే సంకేతం కూడా పంపినట్టైంది. ఆల్రెడీ తెలంగాణలో జరిగింది అదే. సో, ఏపీలో కూడా బీజేపీనే కాస్త తగ్గి జనసేన దగ్గరకు వెళ్లాల్సి ఉంటుంది. అయితే.. బీజేపీ మాత్రం తమ నిజమైన మిత్రుడు జనసేననే అని చెప్పుకుంటోంది. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్కు మద్దతిచ్చిందని విమర్శిస్తోంది బీజేపీ. నిజంగా టీడీపీ-జనసేన పొత్తులో ఉంటే.. తెలంగాణలో తమతో ఎందుకు కలిసి రాలేదని ప్రశ్నిస్తున్నారు.బీజేపీ నేతలు విమర్శిస్తున్నట్టుగా టీడీపీ-జనసేన మధ్య పొత్తులో ఎలాంటి పొరపొచ్చాలు లేవు. టీడీపీ-జనసేన ఫుల్ క్లారిటీతో ఉన్నాయి. ఏపీలో రెండు పార్టీలు ఎలా సహకరించుకుని ముందుకు వెళ్లాలనే దానిపైనే కసరత్తు చేస్తున్నాయి. పైగా రెండు పార్టీల మధ్య ఓట్ షేరింగ్ గురించి కూడా గట్టి చర్చే జరుగుతోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ 90 శాతం ఓట్ల షేరింగ్ జరగాల్సిందేననేది రెండు పార్టీల టార్గెట్. తెలంగాణలో అదే మిస్ అయింది. పేరుకే పొత్తు తప్ప బీజేపీ-జనసేన మధ్య ఓట్ షేర్ జరగలేదని చెబుతున్నారు. ఒకవేళ అలా జరిగి ఉంటే.. కూకట్పల్లి నుంచి జనసేన తరపున పోటీ చేసిన అభ్యర్థికి డిపాజిట్ ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్లో జనసేనకంటే బీజేపీకే కొంత బలం ఉందని అందరికీ తెలుసు. అయినా సరే డిపాజిట్ రాలేదంటే.. రెండు పార్టీల మధ్య ఇచ్చిపుచ్చుకోవడాలు జరగలేదనే అర్థం. సో, ఏపీలో ఈ పరిస్థితి రాకుండా చూసుకోవాలనుకుంటున్నారు చంద్రబాబు అండ్ పవన్. పేరుకు మాత్రం పొత్తు పెట్టుకుని, క్షేత్రస్థాయిలో అటు ఓట్లు ఇటు, ఇటు ఓట్లు అటు పడకపోతే మొదటికే మోసం వస్తుంది. చంద్రబాబు-పవన్ కలిస్తే సరిపోదు. గ్రామస్థాయిలో కార్యకర్తలు కలిసి పనిచేయాలి. అలా జరిగినప్పుడే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పడుతుంది. ఈ విషయంలో రెండు పార్టీల మధ్య ఇంకాస్త కసరత్తు జరగాల్సి ఉంది.ఓవైపు ఇన్నిసార్లు సమావేశమై చర్చిస్తున్నా.. టీడీపీ-జనసేన మధ్య కొన్ని వ్యవహారాలు ఇంకా ఓ కొలిక్కిరాలేదు. అలాంటిది ఎన్నికలకు ఒకట్రెండు నెలల ముందు బీజేపీ పొత్తులోకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది. అసలు, ఆ టైమ్కి బీజేపీకి స్పేస్ ఉంటుందా? రెండు పార్టీలు ఇప్పటికే ఉమ్మడి మేనిఫెస్టో రెడీ చేసుకున్నాయి. రేపొద్దున సీట్లు పంపిణీ కూడా చకచకా జరిగిపోతుంది. అలాంటిది చివరి నిమిషంలో బీజేపీ వచ్చి చేరితే.. సీట్ల పంపిణీ జరిగేనా? సో, ఓవరాల్గా ఇక్కడ తొందరపడాల్సింది బీజేపీనే. పొత్తుకు దూరంగా ఉండదలచుకుంటే.. ఇప్పటి నుంచే కార్యాచరణ రెడీ చేసుకోవాలి. లేదు.. పొత్తులో చేరతాం అన్నా కూడా ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపెట్టాలి. రోజులు, వారాలు గడుస్తున్న కొద్దీ టీడీపీ-జనసేనకు బీజేపీ దూరం కావాల్సి వస్తుంది. ఫైనల్గా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నదేంటంటే.. తెలంగాణలో జనసేన-బీజేపీ పొత్తు అక్కడి వరకే. ఏపీలో యథావిధిగా టీడీపీ-జనసేన మధ్య పొత్తు నడుస్తుంది. సో, కలిసి వెళ్లాలా వద్దా అని ఆలోచించుకోవాల్సిందల్లా బీజేపీనే.

# తిరుమలలో అన్నప్రసాదం ... విమర్శలు



తిరుమల, డిసెంబర్ 7, తిరుమల తిరుపతి దేవస్థానం మరో వివాదంలో చిక్కుకుంది. టీటీడీ వెంగమాంబ అన్నదాన సత్రంలో నాసిరకం బియ్యంతో చేసిన ప్రసాదాలు పెట్టారని భక్తులు నిరసనకు దిగారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోంది. అన్నప్రసాద సముదాయంలో భక్తులకు వడ్డించే అన్నం ఉడకలేదంటూ కొందరు భక్తులు ఆరోపించారు. టీటీడీ సిబ్బందిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైరల్ గా మారిన వీడియోపై టీటీడీ స్పందించి, విచారణ చేపట్టి వివరణ ఇచ్చింది. తిరుమల పుణ్యక్షేత్రానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఇలా వచ్చిన భక్తులు మహాప్రసాదంగా భావించి మాతృశ్రీ వెంగమాంబ అన్నదాన సత్రంలో భోజనం స్వీకరిస్తుంటారు. వెంగమాంబ అన్నదాన సత్రంలో మొత్తం నాలుగు హాల్స్ ఉండగా, ఒక దఫాలో దాదాపు 4 వేల మంది భోజనం (మహా ప్రసాదం) స్వీకరించే అవకాశం ఉంది. ఇలా ఒక్క రోజుకి మొత్తం నలభై వేలనుండి యాభై వేలమందికిపైగా భక్తులు ఇక్కడ అన్నప్రసాదం స్వీకరిస్తుంటారు. గత కొంత కాలంగా అన్నదానంపై అనేక విమర్శలు వస్తున్నాయి. గతంలో నాణ్యత లేని బియ్యంతో భక్తులకు అన్నం తయారు చేసి వడ్డిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. గత వారం కార్తీక దీపం రోజు అన్నదానంలో భుజించిన భక్తులు అన్నం సరిగ్గా లేదంటూ సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. ఏపీకి చెందిన దాదాపు 17 మంది భక్తబృందం అన్నదాన సత్రం మహాప్రసాదం స్వీకరించేందుకు వెళ్ళిన సమయంలో అన్నం సరిగ్గా ఉడకకుండానే భక్తులకు వడ్డించేస్తారా అంటూ భక్తులు నిరసన తెలిపారు. అక్కడే ఉన్న టీటీడీ సిబ్బందిని చొక్కా పట్టుకుని నిలదీసి టీటీడీ ఉన్నతాధికారులు వచ్చి వెంటనే సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ ఒక్కసారికి వదిలేయమంటూ పొరపాటు జరిగిందని వదిలేయమంటూ భక్తులను సిబ్బంది వేడుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఓ రాజకీయ పార్టీ ఈ వీడియోను పోస్టు చేసింది. ఇప్పటికే ఈ ఘటనపై టీటీడీ డిప్యూటీ ఈవో రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుంది. ఇందుకు గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని చెప్పారు. మహాప్రసాదం (భోజనం) సరిగాలేదని వీడియో వైరల్ కావడంపై టీటీడీ స్పందించింది. ఇది కేవలం రాజకీయ కోణంలో కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ కొట్టి పడేసింది. అన్నప్రసాదంలో నాణ్యత లోపంపై టీటీడీ ఛైర్మెన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు.

## రేపు జరగాల్సిన హుండీ లెక్కింపు రద్దు



కౌతాళంమండలం (విభారెన్యూస్‌డిసెంబర్7):కౌతాళం మండలంలోని ఉరుకుందలోవెలసినశ్రీనరసింహఈరన్నస్వామి దేవస్థానం లో రేపు అనగా శుక్రవారం జరగాల్సిన హుండీ లెక్కింపు కార్యక్ర మం కొన్ని అనివార్యకారణాల వల్ల వాయిదా పడినట్లు ఆలయ అధికారిణివాణిగురువారంఒకప్ర కటనలో తెలిపారు. ఈ విషయా న్ని పాలక మండలి సభ్యులు గమనించుకోవాలని తెలిపారు.

## ఆటో బోల్తా ఒకరు మృతి పలువురికి గాయాలు...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 7 డోన్ మండలం మల్యాల గ్రామస్తులు ప్యాపిలి మండలం రాచర్ల సమీపంలోని ఆలెబాధ్ తాండ దగ్గర గల కాశిరెడ్డి నాయన ఆశ్రమానికి బుధవారం వెళ్లి గురువారం తెల్లవారుజామున 4:10 గంటలకు ఆటోలో తిరిగి వస్తుండగా ఆలెబాధ్ తాండ దగ్గరలోని మలుపు దగ్గర ఆటో బోల్తా పడగా చంద్రప్ప (60), భుచక్రం, మునియప్పల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని వైద్యం నిమిత్తం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చంద్రప్ప మరణించడం జరిగింది. పోస్టుర్టం నిమిత్తం డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.


## రెవెన్యూ ఆఫీస్ ముట్టడి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 7 సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామాంజనేయులు జిల్లా కార్యదర్శి రంగనాయకుల ఆధ్వర్యంలో డోన్ ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం నుంచి 2 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నియోజకవర్గం లోని తన సొంత మండలం అయిన బేతంచెర్లను కరువు మండలల జాబితాలో ప్రకటించి డోన్, ప్యాపిలి మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించకపోవడం సమాజం కాదని తక్షణమే డోను, ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆర్డీవో కార్యాలయం సమీపంలోని రోడ్డుపై బైఠాయించడం జరిగింది. తదుపరి అడ్డుకున్న పోలీసులను ఉ వ్వెత్తున తోసుకుంటూ మండల రెవెన్యూ అధికారి కార్యాలయముకు చేరుకొని కలెక్టర్ మనజీర్ జిలాని శామున్ కి వినతి పత్రం అందజేసి రైతులు పడుతున్న సమస్యల గురించి తెలియజేసి డోన్, ప్యాపిలి మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని కోరారు లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలకు దిగుతామని హెచ్చరించారు.

## మౌనిక ట్రేడర్స్ వారి వివాహానికి హాజరైన ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి.

విభారె న్యూస్ డిసెంబర్ 07 ఎమ్మిగనూరు.ఎమ్మిగనూరు పట్టణ సమీపంలో విశాల గార్డెన్ నందు మౌనిక ట్రేడర్స్ యజమాని వేంకటేష్ రెడ్డి కుమార్తె వివాహానికి హజరైన నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.



# "వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర" కు సహకరించాలి

- వికలాంగుల హక్కులను ప్రభుత్వం నెరవేర్చాలి.!
- టీడీపీ పార్టీ ఇంచార్జి బి వి జయ నాగేశ్వర రెడ్డి..
- బిజెపి పార్టీ ఇంచార్జి కె ఆర్ మురహరి రెడ్డి..
- సామాజిక వేత్త మల్లేలల్లైడ్ రాజు...
- జనసేన పార్టీ ఇంచార్జి రేఖగౌడ్..
- సిపిఐ ప్రధాన కార్యదర్శి జి. రంగన్న..
- సిపిఎం పార్టీ కార్యదర్శి బి హనుమంతు...
- జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జాడ రవి..

విభారె న్యూస్ డిసెంబర్ 07 ఎమ్మిగనూరు..గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో జిల్లా "వికలాంగుల హక్కుల పోరాట సమితి" (విహెచ్ పిఎస్) అధ్యక్షుడు బి సి నాగరాజు, తాలూకా అధ్యక్షులు కె రామాంజనేయులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వికలాంగులకు ఈ ప్రభుత్వం వికలాంగులకు రూ. 6000/- పెన్షన్ పెంచాలని, వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, వికలాంగుల 4% పర్సెంట్ రిజర్వేషన్ అమలు చేయాలని, వికలాంగులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని అలాగే వికలాంగుల హక్కులను, చట్టాలను, రాయితీ, రిజర్వేషన్లు సాధన కోసం డిసెంబర్ నెల 08వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఆదోని డివిజన్ నుంచి వయా ఎమ్మిగనూరు, గొనెగండ్ల, కోడుమూరు మీదుగా నాలుగు రోజుల పాటు "100 కి. మీ!! వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర" ను కొనసాగిస్తున్నట్లు, అందులో భాగంగా నేడు టీడీపీ పార్టీ ఇంచార్జి బి వి జయ నాగేశ్వర రెడ్డి, బిజెపి పార్టీ ఇంచార్జి కె ఆర్ మురహరి రెడ్డి,సామాజిక వేత్త మల్లేలల్లైడ్ రాజు, జనసేన పార్టీ ఇంచార్జి రేఖగౌడ్,సిపిఐ ప్రధాన కార్యదర్శి జి. రంగన్న, సిపిఎం పార్టీ కార్యదర్శి బి హనుమంతు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జాడ రవి తదితర వివిధ ప్రజా సంఘాల నేతలను, నాయకులను కలిసి అందరూ ఈ "వికలాంగుల హక్కుల పోరాట యాత్ర" కు వారి, వారి మద్దతును, సంఘీభావమును ఇవ్వవలసిందిగా



కోరుతున్నట్లు తెలిపారు. పై తెలిపిన వారందరికీ ఆహ్వాన పత్రికలు అందజేయడం జరిగిందన్నారు, పై తెలిపిన వారందరూ న్యాయమైన ఈ "వికలాంగుల హక్కుల పోరాట యాత్ర" కు వారి, వారి పార్టీల మద్దతును, సంఘీభావమును ప్రకటిస్తూ తెలిపారు. ఇందులో టిడిపి పార్టీ బి వి జయనాగేశ్వర రెడ్డి తరపున ఎమ్మిగనూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు కే మల్లికార్జునకి, ఆఫీస్ మేనేజర్ భాష కి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, హుస్సేన్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు అసెంబ్లీలో బిజెపి నూతన మండలాల అధ్యక్షులు...



విభారె న్యూస్ డిసెంబర్ 07 కోడుమూరు..కోడుమూరు అసెంబ్లీలో బిజెపి నూతన మండలాల అధ్యక్షులు ఎన్నిక అయ్యారు కోడుమూరు నగరంలో జరిగిన కార్యక్రమంలో నూతన కోడుమూరు మండల అధ్యక్షుడు షణ్ముఖఆచారి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు కునిగిరినీలకంఠ కోడుమూరు అసెంబ్లీ కోకన్వీనర్ వేల్పుల గోపాల్ మాకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ మాపై ఈ బాధ్యతలను మరింత చురుకుగా పని చేయడానికి ప్రజలకు చేరువవడానికి మా శాయశక్తుల కృషి చేస్తామన్నారు కర్నూలు రూరల్ మండల అధ్యక్షులు బెస్తఈరన్న మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలకు సరైన న్యాయం చేసే దిశగా పనిచేస్తామని గ్రామ గ్రామాన ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలకు నిరంతరం పాట పడతామని ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా నిలుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి మల్లేష్ నాయుడు మధుతారక్ ధనుంజయ వెంకటరెడ్డి అశోక్ భాస్కర్ రాజేష్ తదితర నాయకులు పాల్గొని అనంతరం వేల్పులగోపాల్ నూతన మండలాల అధ్యక్షులకు వారికి మిఠాయిలు పంచి దృశ్యాలువతో సన్మానించారు.

# ఆశా వర్కర్ల సమస్యల పై కలెక్టరేట్లో ధర్నా

**అడ్డువచ్చిన పోలీసులు తిరగబడిన ఆశా వర్కర్లు, ఏఐటియుసి. నాయకులు**






విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 07-నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా గురువారం ధర్నా నిర్వహించారు . ఈ ధర్నాలో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .సుంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటుతూ ఉన్న ఆశ వర్కర్ల సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదని ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కంటే ఎక్కువ జీతం యిస్తానన్నాడు కానీ ఇంతవరకు దాని ఊసే లేదు. కరోనా తర్వాత ప్రతి ఒక్క ఆశ వర్కర్ కు 16 వేల రూపాయలు జీతం ఇస్తానని చెప్పి ఇంతవరకు మాట మెదపలేదు. అలాగే కరోనాలో చనిపోయిన ఆశ వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తానని ఇంతవరకు ఏమీ చేయలేదని విమర్శించారు. సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం 26 వేల రూపాయలు కనీసవేదం ఏర్పాటు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పలు డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగిందని అన్నారు .దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించిన అధికారులు రాకపోవడంతో పోలీసులకు ఏఐటియుసి నాయకులకు ఆశ వర్కర్లకు మధ్య తోపులాట జరిగింది .అయినా కూడా అధికారులు రాకపోతే నాయకులతో పాటు వర్కర్లందరూ దాదాపు గంటసేపు రోడ్డుపై బైఠాయించిన తర్వాత పోలీసు వారు వచ్చి రోడ్డుపై ధర్నా ఆపాలని అధికారులను పిలిపిస్తామని హామీ ఇచ్చిన తర్వాత డిఆర్ఓ గారికి పిలిపించి ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది .దీన్ని డిఎంహెచ్వోకు బదిలీ చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బాస్ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు బనగానపల్లె మండల కార్యదర్శి కుల్లాయి స్వామి ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు వేదవతి ,వెంకటేశ్వరమ్మ ,చిట్టెమ్మ, రామాంజనమ్మ ,సుధా రాణి, చంద్రకళ ,హుస్సేన్ బి ,మేరమ్మ, ఆదిలక్ష్మి ,సుశీలమ్మ తదితర వందల మంది ఆశ వర్కర్లు హాజరు కావడం జరిగింది .

## వెంకటేష్, పల్లవి ల వివాహానికి హాజరైన ఆర్యవైశ్య సంఘం సభ్యులు...



విభారె న్యూస్ డిసెంబర్ 07 ఎమ్మిగనూరు..వివాహ శుభాకాంక్షలుచి. వెంకటేష్ పల్లవి (రమ్య) లు దంపతులుగా ఒకటైన ఈ శుభ సందర్భంలో ఆర్యవైశ్య సంఘం తరపున వివాహ శుభాకాంక్షలు. ఆర్యవైశ్య సంఘం వారు ఈ నూతన వధూవరులకు ఆశీర్వాద పంచరత్న పత్రాల పటములను అందజేసి వారివురిని ఆశీర్వదించడం జరిగినది.ఈ శుభ సందర్భంలో కె.ఎం రత్నయ్య శ్రీమతి పద్మజ ఆర్యవైశ్య సంఘానికి 2,116/- లు, వారి వీయ్యంకులు హైదరాబాద్ నగర వాస్తవ్యులుకీ"శే "ఆర్.శ్రీరాములుశ్రీమతి సుమిత్ర,3,116/- లు విరాళం ఇవ్వడం జరిగినది. మన కులదేవత శ్రీ వాసవి మాత కృప కటక్షాలతో వీరు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో పిల్లాపాపలతో హాయిగా జీవించాలని మనసారా కోరుకుంటున్నాం.

## తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపిన దామోదరం రాధాకృష్ణమూర్తి.



విభారె న్యూస్ డిసెంబర్ 07 కోడుమూరు..గురువారం తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పాటు అయినది. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా కొలువు దీరిన ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన దళిత ముద్దు బిడ్డ విక్రమార్కకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదరం రాధా కృష్ణమూర్తి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెంగళూరులో అంబేద్కర్ వర్ధంతికి హాజరైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ డాక్టర్ కురువ నగేష్.



విభారె న్యూస్ డిసెంబర్ 07 కర్నూలు.. బాబుసు పల్లె కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో అఖిల భారత దళిత సమితి గౌరవ అధ్యక్షులు మహేష్ అధ్యక్షులు ప్రకాష్ అద్యవరం లో బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 67 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులందరూ కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో అందరు తీసుకొని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 67 వర్ధంతిని కళ్యాణ్ నగర్ లో ఘనంగా కనుల పండగ జరుపుకోవడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా కర్నూలుకు చెందినటువంటి నేషనల్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ డాక్టర్ కురువ నాగేష్ పాల్గొనడం జరిగింది డాక్టర్ కురువ నాగేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల రిజర్వేషన్ హక్కులు.పైన అందరం కలిసి పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపును ఇచ్చారు..

## పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దాం జిల్లా ఎస్పీ అన్బురాజన్

అనంతపురం డిసెంబర్ 7, జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని జిల్లా ఎస్పీ అన్బురాజన్ సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్లో ఎస్పీ పోలీసు అధికారులు మరియు పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులతో వెల్ఫేర్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష చేశారు. ఆరోగ్య, విద్య , విధులు, తదితర అంశాల పరంగా చేపట్టాల్సిన సంక్షేమ ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్ , వెల్ఫేర్ ఆర్ ఎస్ ఐ రమేష్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు సాకే త్రిలోకనాథ్ , సుధాకర్ రెడ్డి, తేజ్ పాల్ , హరినాథ్ , నాయుడు, రమణ, సరోజ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఐటి కోర్ టీం మంజు, సరోజ, తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190